పత్రికాప్రకటన కాకినాడ జూన్ 24, 2019.

మీ కోసం ప్రజావాణి లో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు తక్షణ పరిష్కారంనకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద సమావేశపు హాలులో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంనకు 268 అర్జీదారులు హాజరై జాయింట్ కలక్టరు మల్లిఖార్జున, డిఆర్ఓ ఎమ్.వి.గోవిందరాజలకు తమ అర్జీలు, ఫిర్యాదులు అందజేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలన్నారు. గృహాలు, ఇళ్లస్థలాలు కావాలని, అదే విధంగా ఉద్యోగాలు కావాలని, ఉపాధి కల్పించాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కుటుంబతగాదాలు పరిష్కరించాలని అర్జీలు వచ్చాయి. ఈ అర్జీలను ఆన్ లైన్ లో నమోదు చేసి సంబంధిత శాఖల అధికారలకు అందజేసారు. వీటిని వచ్చే సోమవారం నాటికి పరిష్కరించి నివేదిక అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను జె.సి ఆదేశించారు.

కొయ్యలగూడెం మండలం కన్నాపురంకు చెందిన చుక్కా వెంకటేశ్వరరావు స్పెషల్ డిప్యూటీ కలక్టరుగా పని చేస్తూ సాధారణ ఎన్నికల విధులు నిర్వహించుటకు మండపేట రిటర్నింగ్ అధికారిగా నియమించియున్నారు. సదరు ఎన్నికల విధులు నిర్వహిస్తూ మే 28వ తేదీన గుండెపోటుతో మరణించారని తన భార్య సూర్యావతి తెలుపుతూ తన పెద్దకుమార్తెకు కారుణ్య నియామకంలో ఉద్యోగం కోరుతూ అర్జీని జె.సి కి అందజేయగా పరిశీలించి తదుపరిచర్యలు చేపట్టాలని డిఆర్ఓను ఆదేశించారు.

సోమర్లకోట మెహర్ కాంప్లెక్స్ సమీపంలో నివశిస్తున్న అమర్త చిన్న తన కుమార్తె లక్ష్మి లివర్ పెరిగి అనారోగ్యంతో బాధపడుతుందని ఆపరేషన్‌కు రూ. 25 లక్షలు ఖర్చు అవుతుందని హైదరాబాదు ఎఐజి ఆసుపత్రివారు తెలిపారని, తన కుమార్తె ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ జాయింట్ కలక్టరు కు అర్జీని అందజేయగా సి.ఎమ్ సహాయనిధికి సిఫారసు చేయాలని డిఆర్ఓకు ఆదేశించారు. అదే విధంగా ఆపరేషన్‌కు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్‌ను జెసి ఆదేశించారు.

రంపచోడవరంకు చెందిన కొత్తపల్లి రాజలక్ష్మి తన భర్త పశ్చిమగోదావరి జిల్లా మహాదేవపురంలో పనుల నిమిత్తం వెళ్లి 30-7-2018వ తేదీన మరణించారని, తనకు ముగ్గురు పిల్లలని తనకు ఏవిధమైన ఆర్థిక స్థోమత లేదని, వితంతు పెన్షనుకు దరఖాస్తు చేసానని దయతో పెన్షన్ మంజూరు చేయవల్సినదిగా కోరుతూ అర్జీని జెసి కి అందజేయగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని జెసి మల్లిఖార్జున ఆదేశించారు.

కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో శిక్షణ పొందుతున్న వైద్య విద్యార్థులు జీవన్‌రెడ్డి, కెవిప్రవీణ్ చంద్ ట్రైనింగ్‌లో అవసరమైన ఎక్విప్‌మెంట్ సమకూర్చటంలేదని, సీనియర్స్‌కు ఉన్న సౌకర్యాలు వారికి కల్పించటం లేదని జెసికి ఫిర్యాదు చేయగా ఆర్.ఎమ్.సి ప్రిన్సిపాల్ ను విచారణ జరిపి నివేదిక అందజేయాలని జెసి ఆదేశించారు.

కాజులూరు మండలం అంద్రంగి గ్రామానికి చెందిన కుడుపూడి శ్రీను తమ గ్రామంలో గల కేశనశ్రీహరి పొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నందుకు గాను తమ కులస్తులు( శెట్టిబలిజి) వెలివేసారని, కిరణాషాపులో వస్తువులు అమ్మలేదని, వివాహవిందులో అవమానపర్చారని జెసికి ఫిర్యాదు అందజేయగా కాజులూరు తాహిసిల్థార్ ను విచారణ జరిపి అవసరమైన చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

ఉప్పలగుప్తం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మారిశెట్టి వీరాస్వామి తనకు గల 4 ఎకరాల పొలంలో మంచినీరు లేక పంట పండడం లేదని చుట్టు ప్రక్కల పొలాల్లో చేపల సాగు చేస్తున్నందున తన పొలంలో ఉప్పు నీరు ఊరి పంట పండటం లేదని జె.సికి ఫిర్యాదు చేయగా మత్స్యశాఖ జెడిని విచారణ జరిపి తదుపరి చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బి.సి కార్పోరేషన్ ఇడి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, డిపిఓ వెంకటరమణ, డిఆర్‌డిఎ పిడి మదుసూధనరావు, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ కె.రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)